

వివరాలు మెయిన్‌లో

**తొలగించిన హెచ్‌పిసిఎల్ డ్రైవర్లను విధుల్లో తీసుకోవాలి**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
ఆదివారం | 30 మార్చి, 2025 | పేజీలు : 06

# ఆహార భద్రతకు పెద్దపీట

## మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** సన్నబియ్యం పంపిణీ పథకం స్వతంత్ర భారతదేశంలోనే విప్లవాత్మమైన మార్పు అని,పేద ప్రజల ఆహార భద్రతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేయడం జరుగుతుందని భారీనీటిపారుదల,ఆహార,పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి అభివర్ణించారు. ఆదివారం ఉగాది పర్వదినం నాడు హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రాజీవ్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులు మీదుగా ప్రారంభించ తలపెట్టిన సన్నబియ్యం పంపిణీ పథకం కొరకు జరుగుతున్న ఏర్పట్లను ఆయన శనివారం పర్యవేక్షించారు. పథకం ప్రారంభం అనంతరం జరగనున్న భారీబహిరంగ సభను విజయవంతం చేయడం కోసం హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలలో సుడిగాలి పర్యటన చేసి క్యాడర్,లీడర్‌లతో సమన్వయ సమావేశాలు నిర్వహించారు. చారిత్రాత్మకఘట్టం విష్కరిస్తున్న శుభ తరుణంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం అయ్యేలా కార్యచరణను రూపొందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంతటి సాహసోపేత నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మొట్ట మొదటి సారిగా ఇంతటి పెద్ద నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువనున్న పేదలతో పాటు,మధ్యతరగతి ప్రజలకు ఆహార భద్రత కల్పించాలన్న కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ కలను రాష్ట్ర ప్రభుత్వం అమలు లోకి తెచ్చి ఆమె కలను సాకారం చేయబోతున్నామని మంత్రి తెలిపారు. నూతన రేషన్‌కార్డుల మంజూరీ త్వరలోనే ఉంటుందని,త్రివర్ణపేరంగులో తెల్లరేషన్‌కార్డులుఏ.పి.ఎల్ వారికి గ్రీన్ కలర్‌లో ఉంటాయని తెలియజేశారు. అదే విధంగా ప్రభుత్వ చౌకధరల దుకాణంలో బియ్యం మాత్రమే ఇవ్వకుండా ఇతర నిత్యావసరాల సరుకుల పంపిణీని కూడా చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. చౌకధరల దుకాణాల డీలర్లకు కమీషన్ పెంచి వారి ఉపాధికి ప్రభుత్వం ఇతోధికంగా చేయుతనందిస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు.

## పెద్ద పడిశాల రోడ్డును డాంబర్ రోడ్డుగా మార్చాలి

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం పెద్ద పడిశాల గ్రామ శాఖ ఆధ్వర్యంలో సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా పెద్ద పడిశాల నుండి సదరుసాపురం వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పూతరబోయిన సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ పెద్దపడిశాల నుండి సదరుసాపురం వెళ్లే రోడ్డుకు 2005లో కంకర రోడ్డుగా మార్చారని కానీ కంకర అంతా తేలిపోయి ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, వర్షా కాలంలో ఈ రోడ్డుపై మరింత ఇబ్బంది కరంగా మారి ప్రమాదాలు జరిగే పరిస్థితులు నెలకొన్నాయని గతంలో రోడ్డు వేయాలని గత ప్రభుత్వాలను, అధికారులను కోరినాఫలితం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి నిధులు కేటాయించి కంకర రోడ్డును డాంబర్ రోడ్డుగా మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో వెంకన్న, సోమన్న, ఐలయ్య, సైదులు, మహేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో మంత్రి కోమటిరెడ్డి పర్యటన



**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి:** పొద్దు పొద్దుగాల లేసి ఎన్జీ కళాశాల మైదానంలో వాకర్లతో కలిసి నడిచి...చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రజలతో కరచాలనం చేస్తూ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముందుకు వెళుతు..రామాలయం కాలనీలో సువర్ణ అనే మహిళ నిర్వహిస్తున్న టీఫిన్ బండీ దగ్గర ఆగి ఇడ్లీ తినడమే కాదు.. సువర్ణకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరీ చేస్తానని హామి ఇచ్చారు.అంతేకాదు, తన కున్న చిన్నపాటి భూమిని అధికారులు కిరికిరి పెడుతున్నారని సువర్ణ.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకురాగానే.. వెంటనే ఎమ్మార్వోను వచ్చి సువర్ణ భూసమస్యను పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. టీ బాయ్ అందించిన చాయ్ ని తాగుతూ పట్టణంలో ప్రజలు సమస్యలు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రజల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు ఎన్.జీ.కాలేజీ కంపౌండ్ వాల్ పక్కన స్థానికలు చెత్తవేయడం వల్ల డ్రైనేజీ మొత్తం నిండి పోయి పరిసరాలు చెత్తమయంగా ఉండటంపై మంత్రి సీరియస్ అయ్యారు. వెంటనే డ్రైనేజీ పై వాల్స్ నిర్మించి చెత్తనిండకుండా చూడాలని మున్సిపాలిటీ అధికారులను ఆదేశించారు.ఆ తర్వాత లెప్రసీ కాలనీలో డ్రైనేజీ క్లీన్ చేసే సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌లో కొత్త మిషనరీ ఏర్పాటు చేయాలని అధికారులకు చెప్పారు. అంతేకాదు, పానగల్ ఛాయ సోమేశ్వరలయం వెనక భాగం వద్ద నూతనంగా రోడ్డు ఏర్పాటు చేయడం కోసం పార్కింగ్ స్థల పరిశీలన చేశారు.



## ఉగాది పండుగ శుభాకాంక్షలు

### శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ :** తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా తెలుగు ప్రజలందరికీ తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు . ఈ విశ్వావసు నామ తెలుగు సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని , వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పుష్కలంగా పండి రైతులు ఆనందంగా ఉండాలని ఆయన కోరుకున్నారు.బంధుమిత్రులతో ఆనందోత్సాహాలతో, సాంప్రదాయంగా ఉగాది పండుగను జరుపుకోవాలని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు

## నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/దేవరకొండ :** ఈ పండుగ కొత్త ఆశలు, ఆనందం, శాంతి, ఆరోగ్యం, సమృద్ధిని తెచ్చిపెట్టాలని మన సారా కోరుకుంటున్నానని ప్రజలందరూ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగను సంతోషాల నడుమ జరుపుకోవాలని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం ఎంఎల్‌ఏ నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## అంతా మంచే జరగాలి

### మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** విశ్వావసు నామ సంవత్సరంలో అంతా మంచే జరగాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరి జీవితాల్లో సరికొత్త ఆశలు చిగురించాలని ఆకాంక్షించారు. ఈ విశ్వావసునామ సంవత్సరంలోనైనా పాలకులకు ప్రజలపై విశ్వాసం పెరగాలని, ప్రకృతి కరుణించాలన్నారు. రైతులతో పాటు అన్ని రంగాల ప్రజలు అభివృద్ధిలో ముందుండాలని, పండుగను ప్రజలంత ఐక్యతతో ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.

## జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

### యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత రావు



**ప్రజాపక్షం/యాదాద్రి :** జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరి జీవితంలో ఉగాది పచ్చడిలా షడ్రుచులు నిండి ఉండాలని, ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.



## రంజాన్ సామాగ్రి పంపిణీ

**ప్రజాపక్షం/మునగాల:** పేద ముస్లింలకు సేవ చేయడమే ధ్యేయంగా నావంతు కృషి చేస్తానని బిఆర్ఎస్ నాయకులు, సామాజిక కార్యకర్త షేక్ రంజాన్ అన్నారు. శనివారం మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామంలోని పేద ముస్లీం కుటుంబాలకు రంజాన్ సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పేద ముస్లీం కుటుంబాలకు తనవంతు సాయంగా సామాజిక కార్యక్రమాలు చేస్తానని ఆయన అన్నారు. మున్ముందు పెద్ద కార్యక్రమాలను చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో పేద ముస్లీంలు ఎస్కె జాను, వజీర, జమాల్ భేగం, రెడహుస్సేన్, రంజాన్భీ పాల్గొన్నారు.

## మానవ సృష్టికి మూలం అమ్మ



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** మానవ సృష్టికి మూలం అమ్మ అని నారాయణ విద్యాసంస్థల ఎజిఎం గుత్తికొండ రమేష్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 60ఫీట్ల రోడ్డులోని నారాయణ ఉన్నత పాఠశాలలో అమ్మకు వందనం కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులచే తమ మాతృమూర్తిలకు పాదపూజ చేసి శాలువాలతో సన్మానించి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి తల్లినే మొదటి గురువు అని చెప్పారు. తమ తల్లిదండ్రులను ప్రతి విద్యార్థి గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్లు పుష్పలత, శ్వేత, వైస్ ప్రిన్సిపల్ నాగరాజు, వైష్ణవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయాలి

**ప్రజాపక్షం/చండూరు:** కాంగ్రేస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలు , ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని బిజెపి మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ కాంగ్రేస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మున్సిపాలిటీలోని మూడవ వార్డు లక్కినేనిగూడెంలో బిజెపి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ , జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు సోమ నర్సింహ్మా, రాష్ట్ర స్టడీ సర్కిల్ నాయకులు భూతరాజు శ్రీహరి, కిసాన్ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యుడు సామ వెంకట్రెడ్డి, బీసీ మోర్చ పట్టణ అధ్యక్షుడు గండు శ్రీకాంత్ , కె.శంకరయ్య , చంద్రమౌళి, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.



## సిఎం సభకు కోదాడ నుండి వేలాదిగా తరలిరావాలి

**ప్రజాపక్షం/కోదాడ:** ఉగాది పర్వదినాన పేదల ఆకలి తీర్చే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చి ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. శనివారం హుజూర్నగర్ ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లపై కోదాడ ఎమ్మెల్యే నివాసంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హుజూర్నగర్ నుండి రాష్ట్ర ప్రజలకు సన్నబియ్యం పంపిణీ అందించటం చాల సంతోషంగా ఉందని అన్నారు. ఉత్తమ్కుమార్రెడ్డి పౌర సరఫరాలశాఖకి మంత్రిగా బాధ్యత వహించడంతో మంత్రి ఆహ్వానం మేరకు హుజూర్నగర్కు వస్తున్నందున ఎక్కువ మొత్తంలో కార్యకర్తలు హాజరై ముఖ్యమంత్రికి స్వాగతం పలకాలని కోరారు. ఉదయం ఉగాది పండుగ కుటుంబ సభ్యులతో జరుపుకొని సాయంత్రానికి హుజూర్నగర్ రావాలని కోరారు.



ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో రావాలని, వారికి ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, పిసిసి డెలిగెట్ చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి, గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు,ఆయా మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండెపంగు రమేష్కు బంగారు నంది అవార్డు



**ప్రజాపక్షం/కోదాడ:** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త గుండెపంగు రమేష్ తాను చేసిన విశిష్ట సామాజిక సేవలను గుర్తించిన హైద్రాబాద్కు చెందిన మెగా హెల్పింగ్ పౌండేషన్ జాతీయ ఉత్తమ సోషల్ వర్కర్గా బంగారు నంది అవార్డు ప్రకటించినట్లు తెలిపారు. కోదాడకు చెందిన గుండెపంగు రమేష్కు ఈ పురస్కారం దక్కడంపై పట్టణానికి చెందిన ప్రముఖులు ఆయనను అభినందించారు. శనివారం హైద్రాబాద్లోని బిఎం బిర్లా సైన్స్ మ్యూజియంలో వివిధ రంగాల సామాజిక సేవలలో విశిష్ట సేవలందించిన వారికి జాతీయ పురస్కరాల పేరిట నంది అవార్డుల ప్రధానోత్సవంలో సినీ నటుడు, కమెడియన్ బాబుమోహన్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నట్లు తెలిపారు. అవార్డు గ్రహిత గుండెపంగు రమేష్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా రక్తదానం, నేత్రదానం, సామాజిక సేవా కార్యక్రమాలు చేశానని, వ్యక్తిగతంగా 50 సార్లు రక్తదానం చేసి, ఆరువేల యూనిట్ల రక్తాన్ని దాతల నుండి సేకరించి, రక్తం అవసరమైన రోగులకు, ఆపరేషన్ నిమిత్తం రక్తం అందించినట్లు తెలిపారు. అందుకే ఈ పురష్కారం దక్కినట్లు తెలిపారు.

## రాజశేఖర్కు రాష్ట్రస్థాయి అవార్డు

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణానికి చెందిన వ్యక్తిత్వ వికాస నిపుణులు చారుగండ్ల రాజశేఖర్ రాష్ట్రస్థాయి సంకల్ప ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు. శనివారం హైద్రాబాద్లోని జెఎన్టియులో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 15 మందిని గుర్తించి సంస్థ అవార్డులు అందజేసినట్లు తెలిపారు. అందులో భాగంగానే సంకల్ప పౌండేషన్ వ్యవస్థాపకులు గుండ్రా రాజీ, సెక్రటరీ రామలింగారెడ్డి, విశ్రాంత డిఎస్పీ ఉమాకాంతరెడ్డి భార్గవిల చేతుల మీదుగా రాజశేఖర్ అవార్డు అందుకున్నట్లు తెలిపారు. వృత్తిరిత్య ఉపాధ్యాయుడిగా పనిచేస్తూనే సమాజం కోసం తనవంతుగా విజయిభవ ట్రస్టు పేరిట ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంలో శిక్షణ ఇవ్వడంతో పాటు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమగ్రేడ్ సాధించిన 120 మంది విద్యార్థులకు అవార్డులను అందజేసినందుకు గానూ సంకల్ప పౌండేషన్ ఈ అవార్డును ప్రకటించినట్లు తెలిపారు. రాజశేఖర్కు ఈ అవార్డు రావడం పట్ల పిఆర్టియు నాయకులు తీగల నరేష్, ఆవోపా అధ్యక్షులు ఇమ్మడి నరేష్, కిట్స్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, స్వర్ణభారతి ట్రస్టు సభ్యులు ఓరుగంటి కిట్టు అభినందించారు.




## చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/నందికొండ:** మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక హిల్ కాలనీ ఈ1 టైప్ గృహల వద్ద పౌర హక్కుల ది నోత్సవం సందర్భంగా శనివారం పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై సంపత్ గౌడ్ పౌర హక్కు అవగాహనా కార్యక్రమాన్ని అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సమాజంలోని పౌరులందరూ తమ హక్కులను పొందాలని ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకోవడంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నిమ్న జాతుల వారిని కించపరిస్తే చట్టప్రకారం శిక్ష పడుతుందన్నారు. ఎక్కడైనా పౌర హక్కులకు భంగం వాటిల్లితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు సమాజంలో వివక్ష లేకుండా ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలని ఆయన కోరారు. ఉన్నతాధికారుల. ఆదేశాల మేరకు ప్రతి నెలాఖరులో ఈ సివిల్స్ రైట్స్ డే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో ఆర్ఐ దండు శ్రీనివాసరెడ్డి, వార్డ్ ఆఫీసర్ నిరంజన్ పాల్గొన్నారు.






## ఉగాది పచ్చళ్లు పంపిణీ

**ప్రజాపక్షం/కోదాడ:** ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు విన్నూత్నంగా ఉగాది సంబురాలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని మండల విద్యాధికారి సలీంషరీఫ్ అన్నారు. శనివారం బాలుర ఉన్నత పాఠశాలలో ఉగాది ఉత్సవాల సంబురాలు, ఉగాది తెలుగు పచ్చడి పంపిణీ, విద్యార్థులు హర్యాన, తెలంగాణ రాష్ట్రాల వేషదారణలు ప్రదర్శన, చేదు ఉగాది పంచాగ శ్రావణం వివరణ పలువురిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరికి శారీరక మానసిక ఆయురారోగ్యాలు, పాఠశాల విద్యాభివృద్ధి చెందాలని ఆశీర్వదించి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్కేండేయ, ఉపాధ్యాయులు మీనాక్షి, లింగయ్య, వీరబ్రహ్మాచారి, కె.రామకృష్ణ, పద్మావతి, సుశీలబాయి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా పంపిణీ



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** పవిత్ర ఖురాన్ ప్రపంచ మానవాళికి మార్గదర్శకమని మాజీ కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 45వ వార్డులోని ముస్లింలకు రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనదన్నారు. సుర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేస్తారని తెలిపారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలన్నారు. 45వ వార్డులో అన్ని మతాల వారి పండుగను కలిసిమెలిసి నిర్వహించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్, మిర్యాల శివ, కోసల శ్రీను, మిర్యాల కృష్ణమూర్తి, జాకీర్ భాయ్, రసూల్, నల్లపాటి రమేష్, జూలకంటి నాగరాజు, శ్రీను, ఫణి, కుక్కడపు భిక్షం, ఇస్మాయిల్, సందీప్ పాల్గొన్నారు.

## మహనీయుల జయంతులను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఏప్రిల్ 5 నుండి 14వ తేదీ వరకు నిర్వహించే జగ్జీవన్ రామ్, జ్యోతిబాపూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ల జయంతులను విజయవంతం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని టిఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కెవిపిఎస్ జిల్లా వర్క్ షాప్కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యునతికి మహనీయులైన జగ్జీవన్ రామ్, జ్యోతిబాపూలే, బిఆర్ అంబేద్కర్లు ఎంతో కృషి చేశారని చెప్పారు. జయంతి ఉత్సవాలను ప్రతి ఊరు, వాడలో ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మర్రి నాగేశ్వర్ రావు, కోట గోపి, రాష్ట్ర కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా ఆఫిస్ బేరర్స్ పిండిగ నాగమణి,సుధాకర్, దుర్గారావు, ఇరుగు రమణ, పరంగి కృష్ణ, అబ్రహం, విజయ్, లక్ష్మ ణ్, రవీందర్, మధు పాల్గొన్నారు.






## సిఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : సిఎం సహాయ నిధి నిరుపేదలకు వరం అని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. నల్లగొండలోని తన క్యాంప్ కార్యాలయంలో వివిధ అనారోగ్య కారణాల రీత్యా వివిధ హాస్పిటల్స్‌లో చికిత్స పొందిన 41 మందికి రూ.13.66 లక్షల విలువ చేసే చెక్కులను శనివారం పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సంవత్సరానికి దాదాపు రూ.1000 కోట్లకు పైన రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ నిరుపేదలకు ఆసరాగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పార్టీలకు అతీతంగా సిఎంఆర్ఎఫ్ ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు.

## ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌కు సిపిఐ సన్మానం




ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఇటీవల ఎమ్మెల్యే కోటాలో నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్‌ను సీపీఐ నాయకులు ఆయనను శనివారం మిర్యాలగూడ పట్టణంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీపీఐ దామరచర్ల మండల కార్యదర్శి ధీరావత్ లింగానాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ పదవితో శంకర్‌నాయక్ పేదల సమస్యలను పరిష్కరించేందుకు మరింతగా కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌ను సన్మానించిన వారిలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి పోలెపల్లి ఉదయ్‌కుమార్, ధీరావత్ వాగ్యానాయక్, అజ్మీరా రాజు, జమ్ముల కోటయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డికి సన్మానం

ప్రజాపక్షం/మర్రిగూడ: మండల పిఆర్‌టియు శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మర్రిగూడ మండల పిఆర్‌టియు అధ్యక్షుడు పాల్వాయి వెంకటరెడ్డి,ప్రధాన కార్యదర్శి మాస బాలరాజు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఉపాధ్యాయులకు అందాల్సిన డి ఏ లను,సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఈ వేసవికాలంలో బదిలీలు ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని చేయాలని అన్నారు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వెంకటరెడ్డి,ప్రధాన కార్యదర్శి మాస బాలరాజు,సబిత,లింగస్వామి, అంజయ్య,రఘు వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి....



ప్రజాపక్షం/నందికొండ: మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక సమ్మక్క సారక్క వద్ద గల దయ్యాల గండి మూలమలుపు సమీపంలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి వివరాల్లోకి వెళితే. అక్కడ ఉన్న ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పిల్లి గుంట్ల తండాకు చెందిన బాబునాయక్ (28) అతని భార్య అని(24) బావమరిది నరేష్ (16) లు ద్విచక్ర వాహనంపై మిర్యాలగూడకు హెల్త్ చెకప్ కొరకు వెళుతుండగా దయ్యాల గండి మూల మలుపు వద్దకు రాగానే ఎదురుగా గుంటూరు వైపు వెళుతున్న ఇన్నోవా వాహనం వారిని బలంగా ఢీకొనడంతో బాపు నాయక్ కు తీవ్ర గాయాలయి కొద్ది నిమిషాల తర్వాత మృతిచెందగా మిగతా ఇద్దరికీ తీవ్రగాయాలు కాగా వారిని హూటా హుటిన స్థానిక ఏరియా కమలా నెహ్రు ఆసుపత్రికి తరలించగా నరేష్ కు మర్మావయం దగ్గర తీవ్ర గాయం కావడంతో వైద్యులు ప్రథమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం నల్గొండకు తరలించారు. ఇన్నోవా వాహనం నడుపుతున్న వ్యక్తితో పాటు సహచరులు కూడా అతిగా మద్యం సేవించి వాహనం నడపటం వలనే ఈ ఘోర ప్రమాదం జరిగిందని అక్కడున్న ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లా గిరిజన సంఘం ఉపాధ్యక్షులుగా మోహన్ నాయక్



ప్రజాపక్షం/నందికొండ: గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా రమావత్ మోహన్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర శంకర్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ జవహర్ నాయక్,రాష్ట్ర సహాయ కార్యదర్శి రమావత్ నరేష్ నాయక్ లు తెలిపారు.శుక్రవారం నాగార్జునసాగర్ విజయవిహార్ లో నిర్వహించిన కార్యక్రమంలో మోహన్ నాయక్ ను ఆ సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకుని నియామక పత్రాలు అందివ్వడం జరిగిందని మోహన్ నాయక్ తెలిపారు. అనంతరం పెద్దవూర మండలం ఉపాధ్యక్షులు గా రమావత్ కిరణ్ నాయక్, తిరుమలగిరి సాగర్ మండల సహాయ కార్యదర్శు లుగా జటావత్ వెంకట్రాం నాయక్, జటావత్ సర్దార్ నాయక్ ను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ మెగావత్ భాస్కర్ నాయక్, టిఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు రమావత్ లాలూ నాయక్, గౌరవ సలహాదారుడు జటావత్ రాములు నాయక్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సభావత్ గులాబీ, పెద్దవూర మండల అధ్యక్షులు రమావత్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సంవత్సర పంచాంగం ఆవిష్కరించిన సత్తయ్య



ప్రజాపక్షం/నార్కట్‌పల్లి : రామన్నపేట మండలం నిరునెముల గ్రామ వాస్తవ్యులు పంచాంగ సిద్ధాంత కర్త శతాధిక ప్రతిష్ట చార్యులు కళాప్రపూర్ణ శ్రీ బీభోజు సత్యనారాయణ శాస్త్ర రచించి రూపొందించిన పంచాంగము శనివారం నార్కట్ పల్లి మండలంలో శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో మాజీ సర్పంచ్ దూదిమెట్ల సత్తయ్య దేవస్థాన వ్యవస్థాపకులు పెండోట సోము ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ విశ్వ వసు నామ సంవత్సర పంచాగమువ్యాపార,ఉద్యోగ, వివాహ, శుభకార్యాలకు మంచి ముహూర్తం నిర్ణయం చేసుకునేందుకు పంచాంగం ఎంతో దోహద పడుతుందని గ్రహచార ఫలాలు, సౌచం, అసౌచము అన్నారు. ఈ కార్యక్రమంలో , దేవాలయ చెర్మన్ చొల్లేటి బ్రహ్మచారి, సలహాదారులు చొక్కళ్ళ పుష్పగిరి, వైస్ చైర్మన్ గుంటోజు రమేష్,,ప్రధాన కార్యదర్శి చొల్లేటి శ్రీనివాసచారి, రామాచారి శ్రీనివాస్ గౌడ్ దేవాలయ ధర్మకర్తలు, పిన్నోజు రామాచారి, కంచర్ల జానయ్య, ఉపేందర్ గడగొజు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలు సృజనాత్మక కేంద్రాలు కావాలి



ప్రజాపక్షం/నల్లగొండ (నకిరేకల్ ) : పాఠశాలలు సృజనాత్మక కేంద్రాలుగా విలసిల్లినప్పుడే విద్యార్థులు స్వేచ్ఛాయుత అభ్యసనం కొనసాగించగలరని నకిరేకల్ మండల విద్యాధికారి మేక నాగయ్య అన్నారు. శనివారం తాటికల్ పాఠశాలలో జరిగిన బాల కవి సమ్మేళనానికి హాజరై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ కవిత్వం రాయడం ఆలోచనకు పదును పెడుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యోగా గురువు మాదగాని శంకరయ్య మాట్లాడుతూ ఉగాది పర్వదినం వంటి సంప్రదాయాలను వాటి వెనుక ఉన్న శాస్త్రీయతను ముందు తరాలకు అందించడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. పదిహేను మంది బాలకవులు చదివిన కవితలు సభికులను అలరించాయి. అనంతరం బాల కవులను ఘనంగా సన్మానించారు. లో పాఠశాల ఉపాధ్యాయులు ప్రజ్ఞాపురం వెంకన్న, పండుగ తిరుమలయ్య, మోసంగి హరీష్ చంద్ర, మార్త రాములు, డాక్టర్ సాగర్ల సత్తయ్య, నర్రా వెంకట్ రెడ్డి, లొట్లపల్లి కోటయ్య, నూకల జానయ్య, పద్మ పాల్గొన్నారు.



## నాణ్యతతో పౌష్టికరమైన ఆహారం

ప్రజాపక్షం/చండూరు: అంగన్వాడీలలోని చిన్నారులకు నాణ్యతతో కూడిన పౌష్టికరమైన ఆహారంను అందించాలని చండూరు ఎంపిడివో బండారు యాదగిరి అన్నారు. శనివారం మండలంలోని చొప్పరివారిగూడం గ్రామంలోని నర్సరీ పనులను, నీటి కులాయిలను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంను , గ్రామ పంచాయితీ కార్యాలయంలోని రికార్డులను తనిఖీ చేశారు. గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా ముందస్తూ జాగ్రతలు తీసుకోవాలని పంచాయితీ కార్యదర్శికి సూచించారు. నర్సరీ మొక్కలు ఎండిపోకుండా చూసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయితీ రికార్డులను పరిశీలించారు. గ్రామంలో ఇంటి పన్నులు నూటికి నూరు శాతం వసూలు చేయాలని కార్యదర్శిని ఆదేశించారు. అంగన్వాడీ సెంటర్‌లో చిన్నారులకు , గర్భిణీలకు , బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ,అంగన్వాడీ టీచర్ పాల్గొన్నారు.

## పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలను ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ, ఎస్ఆర్ఎస్పీ, డిండి ఎత్తిపోత పథకాలకు నిధులు కేటాయించి పూర్తి చేయాలని, ఎడమకాల్వ వెంట ఉన్న లిఫ్టులను ప్రభుత్వమే నిర్వహణ బాధ్యతలు తీసుకోవాలని, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. రైతులకు మద్దతు ధర అందేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, పాదూరి శశిధర్‌రెడ్డి, బావండ్ల పాండు, లక్ష్మీ నారాయణ, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.500 కోట్లు కేటాయించాలి

ప్రజాపక్షం/భువనగిరిరూరల్: బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.500 కోట్లు కేటాయించి తక్షణమే పూర్తి చేసి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సాగునీరు అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం భువనగిరి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, మండల వ్యాప్తంగా లింక్ రోడ్లు, కాల్వలపై బ్రిడ్జిల నిర్మాణం, ఎండిపోయిన పంట పొలాలకు 30 వేల రూపాయల నష్ట పరిహారం రైతులకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండ అశోక్, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, అబ్బగ్లాపురం వెంకటేష్, మోటే ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ రంగాల సంఘం అధ్యక్షుడిగా శంకరయ్య

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండలంలోని గంధమల్ల గ్రామంలో శనివారం నల్లపోచమ్మ భవన నిర్మాణ రంగాల సంఘం ఎన్నిక నిర్వహించారు.ఈ ఎన్నికలో సంఘం అధ్యక్షునిగా నాగాయపల్లి శంకరయ్యను సభ్యులు ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా రుద్ద కనక య్య, ఆలేటి శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా శాగా ప్రశాంత్, కర్నం శ్రీశైలం, సహాయ కార్యదర్శిగా ఇటికాల ప్రశాంత్, రమణబోయిన వెంకటేష్ లను సంఘం సభ్యులు ఎన్నుకున్నారు.

## విగ్రహావిష్కరణ సభను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/బీబీనగర్ :** తెలంగాణ సాయుధ పోరాట యోధులు దొడ్డి కొమరయ్య 98వ జయంతి సందర్భంగా బీబీనగర్ మండల కేంద్రంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన కొమురయ్య విగ్రహ సభను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ అధ్యక్షులు సోమ రమేష్ అన్నారు. శనివారం హైదరాబాదులో ఎమ్మెల్సీ మల్లేశంకు విగ్రహావిష్కరణ సభ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జానా సత్యనారాయణ, ఉదయ శ్రీశైలం, సోమ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## సంప్రదాయాలను గౌరవించాలి



**ప్రజాపక్షం/హాలియా:** మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించడమే మనం భవిష్యత్ తరాలకు ఇచ్చే ఆస్తి అని మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి తెలిపారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం హాలియా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముందస్తు ఉగాది పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు ఉగాది పచ్చడి తయారు చేసి పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవితం చేదు పులుపు కారం తదితర రుచులతో మెలితమై ఉందని ఉగాది విశిష్టత ను విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు అన్నా శైలజ చెన్ను వెంకట్ రెడ్డి సైదిరెడ్డి పలువురు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎం సభ విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/కోదాడ రూరల్:** హుజూర్‌నగర్‌లో సన్నబియ్యం పంపిణి పథకాన్ని ప్రారంభించేందుకు సిఎం రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి కోరారు.



## గోర్ బోలిభాషపై అసెంబ్లీలో నిర్ణయం చరిత్రాత్మకం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం గోర్బోలి (లంబాడా) భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాంజీ నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలో గిరిజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కుంభం అనీల్ కుమార్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతకు ముందు భువనగిరి మున్సిపల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి వారి ప్లేక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిరంజీవి నాయక్, బీబినగర్, తుర్కపల్లి, భూదాన్ కోసం, రాజపేట మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు, ముడావత్ రాజేందర్ నాయక్, మన్య నాయక్, పట్టు నాయక్, శ్రీహరి నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ నాయక్, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీకాంత్, కేతావత్ భాష నాయక్, మురళీ నాయక్ పాల్గొన్నారు.

## కెటిఎస్ పాఠశాలలో ఉగాది వేడుకలు




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం పాఠశాలలో విద్యార్థులకు సాంప్రదాయ దుస్తుల వేషధారణతో ష్రడుచుల పచ్చడి భక్ష్యాలతో సరస్వతి దేవిని పూజించారు. విద్యార్థుల ఆటపాటలతో శ్రీ విశ్వావసు తెలుగు నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వంగూరి పాండు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన విలువలతో పాటు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తుమన్నారు. అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఇన్చార్జ్ వంగూరు స్వాతి ప్రిన్సిపల్ విశ్వనాథం ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్:** భువనగిరి మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల శివారాజ్ గౌడ్ సేవలకు మండల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు. శనివారం భువనగిరి మండలం ఆకుతోటబావితంఢా గిరిజన గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కెతావత్ రాకేష్, అదే గ్రామ పంచాయతీ పరిధిలోని కాండ్లకుంటతండాకు చెందిన గుగులోతు ఉపేందర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పచ్చిమట్ల శివారాజ్ గౌడ్ వారి కుటుంబాలకు ఆర్థిక సాయాన్ని అందించి అండగా నిలిచారు. ఇటీవల ఆకుతోటబావితండా గ్రామానికి చెందిన కెతావత్ పాండు బుజ్జిమ్మ దంపతుల చిన్న కుమారుడు రాకేష్ అగ్ని ప్రమాదంలో గాయం కావడంతో అతనికి ఆర్థిక సహాయం కింద రూ. 10 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్య క్షులు కెతావత్ ఉమ్లా నాయక్, గుగులోతు తిరుపతి నాయక్, లచ్చిరాం నాయక్, మెగావత్ హన్మ, నరసింహ, బానోతు రామ చందర్, ధరావత్ మంగ్త, గుండాల సత్యనారాయణ, బిచ్చ, బాలు, లాలు, వెంకటయ్య, నరసింహ, రాజు పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్తపై దురుసుగా ప్రవర్తించిన సబ్ కలెక్టర్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరును ప్రశ్నించిన యువకుడిపై సబ్ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో సామాన్యులకు న్యాయం చేయలేని ఈ దేశంలో తనను బహిష్కరించాలని యువకుడు ఆవేదన వ్యక్తం చేసిన సంఘటన శనివారం మిర్యాలగూడలో చోటు చేసుకుంది. మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన దాసరాజు శ్రీనివాస్ తమ గ్రామంలో సర్వే నెంబర్ 11, 14, 122లలో గల ప్రభుత్వ భూములను కాపాడాలంటూ గత కొంతకాలంగా పోరాటాలు చేస్తూ వచ్చాడు. ఈ నేపథ్యంలో లోకాయుక్తలో సైతం కేసు వేసి పోరాటం చేస్తూ వచ్చాడు. లోకాయుక్త కేసు విచారణ పురోగతిని తెలుసుకునేందుకు ఇటీవల మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ వద్దకు వెళ్లాడు. కేసు గురించి అడుగుతుండగా సబ్ కలెక్టర్ తన పట్ల దురుసుగా ప్రవర్తించడంతోపాటు ఆఫీస్ సిబ్బందితో బయటకు గెంటివేయించడం దారుణమన్నారు. తాను వ్యక్తిగత స్వార్థంతో మాట్లాడడానికి రాలేదని గ్రామంలని ప్రభుత్వ భూములను కాపాడేందుకు తాను పోరాటం చేస్తున్నానని ఎంత చెప్పినా తన మాట వినకుండా బయటకు గెంటివేయడం జరిగిందన్నారు. ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిన సబ్ కలెక్టర్ తీరు అమానుషమని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యులకు న్యాయం లభించని ఈ దేశంలో తనను ఉంచవద్దని తన ఓటరు కార్డు, ఆధార్‌కార్డు, దేశ పౌరసత్వాన్ని రద్దు చేసి తనను ఈ దేశం నుంచి బహిష్కరించాలని తెలిపారు.

## విద్యుత్ ఓవర్ లోడ్ సమస్యను పరిష్కరించిన విద్యుత్ అధికారి



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండలంలోని బిల్య నాయక్ తండా గ్రామంలో ఓవర్ లోడ్ కారణంగా గ్రామంలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతున్న సమస్యను మండల విద్యుత్ అధికారి దృష్టికి తీసుకెళ్లడం ద్వారా మండల విద్యుత్ అధికారి బిక్షపతి తక్షణమే స్పందించి 25 కేవీ ట్రాన్స్ఫర్మర్ ను అందించారని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. సమస్యపై వెంటనే స్పందించిన మండల విద్యుత్ అధికారి ఏఈ బిక్షపతి బిల్య నాయక్ తండా గ్రామ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాడోత్ సుధాకర్ నాయక్, లైన్మెన్ రాజబాలి,ఏ ఎల్ ఎం సాగర్ నాయక్,సురేష్ నాయక్, గుగులోత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు.

## గేమ్స్‌కు బానిస కావొద్దు

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** యువత, విద్యార్థులు ఆన్ లైన్ బెట్టింగ్ యాప్‌లకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకొని విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని బిఆర్ఎస్ పార్టీ మోటకొండూర్ సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల మధు అన్నారు. ఆన్ లైన్ బెట్టింగ్, గేమ్స్ ఆడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అని సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వలన బానిసలుగా మారి అప్పుల పాలై ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అన్నారు. యువత విద్యార్థులు ఆన్ లైన్ బెట్టింగ్, గేమ్స్‌లకు తప్పుడు మార్గంలో పయనించకుండా జాగ్రత్త వహించి ప్రయోజకులుగా ఎదగాలన్నారు. కుల మత తేడా లేకుండా హిందూ ముస్లిం సోదరి సోదరులకు ఉగాది, రంజాన్ పండుగల శుభాకాంక్షలు తెలిపారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**ప్రజాపక్షం/బీబీనగర్ :** పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలో ఫేమస్ ఫంక్షన్ హాల్‌లో మండల రెవెన్యూ తహశీల్దార్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి తాహశీల్దార్ భగత్ మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ పండుగను ముస్లిం సోదరులు శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన రంజాన్ మరియు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపర్ ఇంటెండెంట్ హరికిషన్ రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్‌రెడ్డి, ఫోటోల శ్యామ్ గౌడ్, సింగల్ విండో వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఎండి దస్తగిరి, ముస్లిం మైనార్టీ సోదరులు ఎండి మోహిన్, మిట్టు, ఎండి అస్గరాలి, మస్తాన్ పాషా పాల్గొన్నారు.

## శంకర్ నాయక్‌కు సన్మానం

**ప్రజాపక్షం/చండూరు:** నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షుడుగా కొనసాగుతూ ఎంఎల్ఏ కోటా ఎన్నికల్లో ఎంఎల్‌సిగా ఎన్నికైన శంకర్‌నాయక్‌ను శనివారం చండూ రు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి శంకర్ నాయక్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చండూరు మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం , చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకటరెడ్డి, గుండ్రపల్లి మాజీ సర్పంచ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు , రాజు పాల్గొన్నారు.



## ఆస్తి పన్నుకు మునిసిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్

**ప్రజాపక్షం/దేవరకొండ :** ఆస్తి పన్నులు, నల్లా బిల్లులు చెల్లింపునకు సంబంధించి తేది 30/03/2025 ఉగాది పండుగ, 31/03/2025రోజు రంజాన్ పండుగ సెలవు రోజులు ఉండడంతో సెలవు రోజులలో కూడా మునిసిపల్ కార్యాలయం నందు ఆస్థి పన్ను, నల్లా బిల్లులు చెల్లింపునకు ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని మునిసిపల్ కమిషనర్ సుదర్శన్ శనివారం తెలిపారు. ఆస్థి పన్నులు, నల్లా బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు సకాలంలో చెల్లించి దేవరకొండ పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

## సిఎంఆర్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** నియోజకవర్గం లోని ఆయా మండలాలకు చెందిన సిఎంఆర్ లబ్దిదారులకు శనివారం మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 210 మంది లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, నాయకులు సుంకరి రమేష్, ఆకుల లవకుష, కక్కిరేణి నాగయ్య గౌడ్ పాల్గొన్నారు.

## రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతీక

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శనివారం నార్కట్ పల్లి పట్టణంలోని మసీజీద్ లో ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లీం సోదరులకు ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యమ్రంలో మైనార్టీ సోదరులు, అధికారులతోకలిసి తహసీల్దార్ వెంకటేశ్వరావు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు బత్తుల ఉషయ్య,మాజి జడ్పీటీసీ సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సట్టు సత్తయ్య, జిల్లా యువజన నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, రాధారపు బిక్షపతి,ఆర్ ఐ తరుణ్ కుమార్, ముస్లిం సోదరులు ఎడి అజీజ్, ఎస్ కె సమ్మద్,ఎండీ సాధాత్ అలీ ఎండీ సర్వర్ అలీ, ఈద్గా కమిటి అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధిః** గద్వాల నియోజకవర్గం, కేటి దొడ్డి మండలంలోని శనివారం రోజు అమావాస్య సందర్భంగా పాగుంట శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రమ్య ఇండస్ట్రీస్ అధినేత కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా బండ్ల రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా బండ్ల రాజశేఖర్ రెడ్డి. మాట్లాడుతూ ప్రతి అమావాస్యకు శ్రీశ్రీశ్రీ పాగుంట వెంకటేశ్వర దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేస్తానని శనివారం రోజు అమావాస్య సందర్భంగా దేవాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశానని అదేవిధంగా భక్తులకు 3000 లడ్లు ఏర్పాటు చేసినట్లు అయన తెలిపారు.

# ఉదయించిన కిరణమే భగత్ సింగ్




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** బ్రిటిష్ దోపిడీ దార్లకు వ్యతిరేకంగా పోరాడుతున్న కిషన్ సింగ్ కుటుంబంలో తన తాత తండ్రుల వారసత్వాన్ని నరనరాన పునికిపుచ్చుకున్న విప్లవ యోధుడు కామ్రేడ్ భగత్ సింగ్ అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్, పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి బేజాడి కుమార్ లు అన్నారు. భగత్ సింగ్ 94వ వర్ధంతి సభలను మార్చ్ 23 నుండి 30 వరకు జరపాలని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం పోచంపల్లి పట్టణంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో జరిపిన వర్ధంతి సభలో పగడాల శివ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా హాజరైన జనార్ధన్, కుమార్ లు మాట్లాడుతూ దేశ విముక్తి కోసం చిన్నతనం లోనే స్వాతంత్రోద్యమ బాట పట్టి 23 ఏళ్లకె ఉరికొయ్యకు వేలాడాడనీ, స్వతంత్రం అంటే పాలకులు మారడం కాదు, పాలించే విధానం మారాలన్నారు. బీజేపీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యువతరం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్షకార్య దర్శులు మారుజోడు సిద్దేశ్వర్ సాదుల శ్రీకాంత్ పి డిఎస్ యూ జిల్లా అధ్యక్షులు మామిడాల ప్రవీణ్ పోతగళ్ల నర్సింహులు, గోరుగంటి ముత్యాలు జిల్లా సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ కోశాధికారి శికిలం వెంకటేశ్, జిల్లా నాయకులు ఆకుల కృష్ణ, శికిలం కుమారస్వామి ఇక్కిరి శ్రీనివాస్ కుండె బీరయ్య పాల్గొన్నారు.

# మాలమహానాడు మండల అధ్యక్షుడు ఎన్నిక



**ప్రజాపక్షం/ తిరుమలగిరి సాగర్ :** మండల కేంద్రం లోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో మాల మహానాడు ఆధ్వర్యంలో మండల మాల మహానాడు అధ్యక్షుడు ఎన్నికలు శనివారం జరిగాయి, మాల మహానాడు మండల అధ్యక్షులు గా కొంపల్లి గ్రామానికి చెందిన. జంగాల సైదులు,నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా చింతమల్ల వెంకటయ్య , ప్రధాన కార్యదర్శిగా మిస్సాల వెంకటయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, వీరికి మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్ నియామక పత్రం అందజేశారు,ఈకార్యక్రమంలో మహానాడు నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూతం అర్జున్ , నల్గొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు పియ్యాల గీత, మాడుగుల శ్రీను , ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రేకుల గడ్డ ఆంజనేయులు , తాళ్లపల్లి సురేష్ . పెరుమళ్ళ శ్రీను , కురుమేటి రాజయ్య , జంగాల వెంకన్న, జంగాల లక్ష్మయ్య, బోగరు శ్రీను . చెన్నయ్య , నాగార్జున రెడ్డి ,మల్ల సైదులు , యనమల్ల నరసింహ , బ్రహ్మం , బత్తుల నాగేష్ , ఉలికి సైదులు , జంగాల శేఖర్ పాల్గొన్నారు.

# కబ్జా నుండి సంస్థానాదీశుల బావిని కాపాడండి

**బావి ముందు బిజెపి నాయకుల నిరసన దీక్ష**

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధిః** గద్వాల పట్టంణంలోని అనంత ఫంక్షన్ హాల్ కు అనుకోని ఉన్న పురాతన బావిని కబ్జా చేసేందుకు మట్టితో పూడ్చి వేయడం దారుణః అని బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు అన్నారు. శనివారం కొత్త బావిని ఆక్రమించుకునేందుకు బావిలో మట్టి నింపిన ప్రదేశంలో పట్టణ బిజెపి అధ్యక్షురాలు రజక జయశ్రీ ఆధ్వర్యంలో ఒకరోజు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు టి.రామాంజనేయులు మాట్లాడుతూ గద్వాలలో ఉన్న బావులకు డీకే అరుణ హయంలో మున్సి పాలిటీ దగ్గర ఉన్న లింగమ్మ, చొక్కమ్మ, బావులను పునరుద్ధరించి అభివృద్ధిలోకి తెస్తూ, ఆ బావులను గద్వాల జాతరలో బ్రహ్మోత్సవాలకు ఉపయోగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రజక నరసింహ, కేకే రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా, దాస్, ఐటీ సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మలిమ్ ఇసాక్, బిజెపి సీనియర్ నాయకులు, ఢీల్లీవాల క్రిష్ణ డబ్బిలేటి నరసింహ, మధు గౌడ్, వాసు, శంకర్ గద్వాల మండల అధ్యక్షుడు శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి ఆత్మీయ సన్మానం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌:** హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సాముల రాంరెడ్డి కి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేశారు. శనివారం హుజూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో పూలమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ హుజూర్‌నగర్ బార్ అసోసియోషన్ చరిత్రలో అత్యధింగా అధ్యక్షుడిగా పనిచేసి ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్న రాంరెడ్డి భవిషత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలన్నారు. తిరుమల తిరుపతి దేవస్ధానం బోర్డు సభ్యుడిగా ఎన్నికై ఎంతో మంది భక్తులకు స్వామివారి దర్శినభాగ్యన్ని కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట ప్రధానకార్యదర్శి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యరగాని నాగన్న గౌడ్, టీపీసీసీ అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి ఈదుపుగంటి సుబ్బారావు,టీపీసీసీ సభ్యులు దొంగరి వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, పారుపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## విశ్వావసు సంవత్సరానికి స్వాగతం పలుకుదాం

**ప్రజాపక్షం/భువనగిరి:** తెలుగువారికి అత్యంత పవిత్రమైన ఉగాది పండుగ విశ్వావసు నామ సంవత్సరంకు ప్రతి ఇంటి పైన భగవత్ ధ్వజం (జెండా) ఎగురవేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుధాం అని భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రత్నాపురం శ్రీశైలం అన్నారు. భువనగిరిలో కుమ్మరివాడ, సంజీవయ్యనగర్, అర్బన్ కాలనీ ఆర్బీనగర్ తో పాటు పలు దళిత వాడలలో ఇంటింటికి తిరుగుతూ భగవత్ ధ్వజాలు (జెండాలు )పంపిణీ చేశారు. రత్నాపురం శ్రీశైలం, సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులు దేవరకొండ నర్సింహ చారి మాట్లాడుతూ భక్తి పరంగా ఆధ్యాత్మిక పరంగా హిందువులకు నూతన సంవత్సరం అంటే ఉగాది పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతం శెట్టి కరుణాకర్, కాళ్ళ నాగరాజు, నామోజు రాజు, కానుగంటి ప్రేమ్ కుమార్, తాడూరి రాజు, కుంచం రాజు, ఎర్రోజు నరేష్, సాధం బాలమల్లేష్ పాల్గొన్నారు.

## ఉద్యమకారులపై కేసులు ఎత్తి వేయాలి



**ప్రజా పక్షం /హాలియా:** తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ సాధన కోసం పోరాడిన తమపై పెట్టిన కేసులు, రౌడీ షీట్లు తొలగించాలని హాలియా మాజీ కౌన్సిలర్ తెలంగాణ ఉద్యమకారుడు వర్ర వెంకటరెడ్డి ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జైవీర్ రెడ్డిని కలిసిన ఉద్యమకారుడు వర్ర వెంకటరెడ్డి తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో ఉమ్మడి పది జిల్లాలలో ఎక్కడా లేనివిధంగా కేవలం ఒక నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియాలో మాత్రమే తమపై రౌడీ షీట్ ఓపెన్ చేశారని తెలిపారు. దీనివలన తమ నిజ జీవితం పై ఈ కేసుల ప్రభావం అధికంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎంఎల్‌సి శంకర్‌నాయక్‌కు సన్మానం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ఎంఎల్‌ఏ కోటాలో ఎంఎల్‌సిగా నియమితులైన నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్‌ను శనివారం కొండమల్లేపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షుడు మూడావత్ మంగ్యానాయక్‌లు నల్గొండ క్యాంప్ ఆఫీస్‌లో మర్యాద పూర్వకంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

## శ్రీ కృష్ణవేణిలో 'కాన్వకేషన్ డే'

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శనివారం కాన్వకేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ప్రైమరీ యూకేజి, ఐదవ తరగతి విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ కట్ట వెంకట్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు దామోదర్‌రెడ్డిలు గ్రాడ్యూయేట్ డిగ్రీలను అందజేసి విద్యార్థులను అభినందించారు. పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా టిడిపి ఆవిర్భావ వేడుకలు

**ప్రజాపక్షం/కోదాడ:** తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమని తెలుగుదేశం మాజీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు. శనివారం తెదేపా 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులతో కలిసి ఖమ్మం క్రాస్‌రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహనికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా బస్టాండ్ వద్దకు చేరుకుని పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భయ్య నారాయణ, కోడే వాసు, గుండ్లపల్లి సురేష్, దొడ్డ గురవయ్య, కొల్లు నర్సయ్య, కొల్లు సత్యనారాయణ, గుండు నాగేశ్వరరావు, చాపల శ్రీనివాసరావు, పిట్టల శోభన్‌బాబు, కొల్లు నర్సయ్య, నాగేశ్వరరావు, రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాపక్షం/మునగాల: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు నాదేళ్ల గోపాలరావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గాడిపర్తి మోహన్‌రావు, చలసాని మాధవరావు, జంగిల్‌గోపి, మామిడి గురునాథం, షేక్ సైదా, శ్రీను, గోపి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/అనంతగిరి:** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో శనివారం నందమూరి తారకరామారావు విగ్రహనికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు గద్దె వెంకటేశ్వరరావు, గద్దె రఘు, కొల్లు సుబ్బారావు, గద్దె శ్రీనివాసరావు, నలమాద లింగయ్య, గుండ్లపల్లి వెంకన్న, గద్దె రఘుపతి, అల్లు నాగేశ్వరరావు, కొల్లు శ్రీనివాసరావు, అక్కినపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** బడుగు బలహీన వర్గాలకు సరైన వేదిక తెదేపా అని పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జీ నాతాల రాంరెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకన్న, ధరావత్ వెంకన్న నాయక్, శెట్టిపల్లి సైదులు, ఏర్పుల లింగయ్య, నాగయ్య, గోవిందచారి, క్రిష్ణ, చంద్రశేఖర్, నర్సింగ్, నాగయ్య, లింగయ్య పాల్గొన్నారు.

ప్రజాపక్షం/చండూరుః తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని కస్తాల ఎక్స్ రోడ్ వద్ద ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్‌ను కట్‌చేసి స్వీట్‌ను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి భువనగిరి పార్లమెంట్ ఇన్‌ఛార్జీ ఎండి షరీఫ్ , మునుగోడు నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు అబ్బనగోని అంజయ్య యాదవ్, టిడిపి పట్టణ నాయకులు గంట అంజయ్య, బొమ్మగాని కృష్ణయ్య ,సాపిడి నర్సింహ్మా, యాదగిరి , పల్లె రమేష్ ,రాములు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తరువాతనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారని టిడిపి పార్లమెంట్ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం టిడిపి కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్చేసి, ఎన్‌టిఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసి,ప్రభుత్వాసుపత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి తుమ్మల మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎల్ వియాదవ్, ఆరునూరి సత్యనారాయణ, తేలు రవి, గుండు వెంకటేశ్వర్లు, కూరెళ్ల విజయ్‌కుమార్, దొంతినేని నర్సింహ్మా రావు, కొండేటి దయాకర్, బొంత రమేష్, జంపాల చంద్రశేఖర్, ఎం ఏ రఫిక్, కంచనపల్లి క్రాంతి, గంగాధర్ స్వరాజ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పేదల పెన్నిది నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జి బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఎన్‌టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలోని రోగులకు, గర్భిణీలు,బాలింతలకు పండ్లు పంపిణి చేశారు.కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్, రాష్ట్ర మైనార్టీ నాయకులు నసీరొద్దిన్‌బాబా, నాయకులు చిలకల వెంకన్న, ఉప్పలపాటి గోపాలకృష్ణ, ఏచూరి అనంతరాములు, మచ్చ సైదులు, రావిరాల నాగేందర్, బొల్లెద్దు నవీన్, సజ్జల వెంకట్‌రెడ్డి, చవల వెంకటేశ్వర్లు, పొనుగోటి వెంకటేశ్వర్లు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఎర్రవల్లిః** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఐజ పట్టణం లోని ఎన్టీఆర్ చౌక్ లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయన వెంట శ్రీధర్, ఉదయ్, కృష్ణ, నాగన్న, రాజశేఖర్, భీమన్న, బాషా పాల్గొన్నారు,

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం)** :తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మెయిన్ రోడ్డు పై గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు బొబ్బల పద్మా రెడ్డి, సామ కృష్ణా రెడ్డి, దాయానందం తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ 43 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం పోచంపల్లి పట్టణ శాఖ అధ్యక్షులు బైరు లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం పట్టణ కేంద్రంలోని ఎలిమినేటి మాధవరెడ్డి స్మారక భవనంలో జెండా ఆవిష్కరణ చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక అంగన్వాడి స్కూల్లో పిల్లలకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారత ఆంజనేయులు గారు భారత భూషణ్ గంజి కృష్ణ కుక్క మహేష్ వేముల వాసుదేవ్ ఈపూరి బాలయ్య ఎన్టీఆర్ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/బీబీనగర్** : పద్మశ్రీ స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి నేటికీ 43 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీబీనగర్ మండలంలోని జియా పెల్లి కొండమడుగు బ్రాహ్మణపల్లి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి ఘనంగా జయంతి ఉత్సవాలు అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కార్యదర్శి వీరేశం, ఉపాధ్యక్షులు డి.రామస్వామి, రాష్ట్ర లీగల్ సేల్ కార్యదర్శి సురకంటి జంగారెడ్డి, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోటకొండూర్** : తెలంగాణ తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మోటకొండూరు మండల కేంద్రంలో తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు మంగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అనంతుల నర్సిరెడ్డి, బొట్ల మంగపతి, వంగపల్లి నరసింహ, తండ రాములు, ఎండి గాలిబ్ తదితరులు పాల్గొన్నారు.























## మహనీయుల జయంతి ఉత్సవాలకు ఘనంగా నిర్వహిస్తాం

**ప్రజాపక్షం/యాదాద్రి** : మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా సన్నాహక సమావేశం జరిగింది. ముందుగా వివిధ సంఘాల నాయకుల ద్వారా వారి తెలియజేసిన సలహాలు, సూచనలను స్వీకరించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి జిల్లా మాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాలను ఒక పండుగ వాతావరణంలో జిల్లాలో ఏప్రిల్ 5 నుండి 13వ తేదీ వరకు పెద్ద ఎత్తున వివిధ శాఖల సహకారంతో అనేక కార్యక్రమాలు నిర్వహించేందుకు అందరి సహకారంతో సామరస్యంగా ఉత్సవాలు నిర్వహించాలన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ భవనం నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేసుకొని ప్రారంభించుకునేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. మహనీయుల జీవిత చరిత్రలను



తెలుకునేందుకు వీలుగా ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజలు, విద్యార్థులను భాగస్వాములను చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, భువనగిరి మున్సిపల్ కమిషనర్ రాజలింగం, ఎస్సీడీడబ్ల్యుఓ వసంత కుమారి, పంచాయతీ రాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శ్యాం సుందర్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులు, ఎస్సీ సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు అధైర్యపడొద్దు : బీర్ల

**ప్రజాపక్షం/బొమ్మలరామారం** : జై బాపు జైభీం జై సంవిధాన్ అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు సంవత్సరం పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించానున్నారు. ఈ మేరకు బొమ్మాలరామారం మండలం యావపూర్ గ్రామంలో శనివారం రోజున జైబాపు జైభీం జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఈ కార్యక్రమ ఇంఛార్జి బొజ్జ సంధ్య రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అందం సంజీవరెడ్డి, మదర్



డైరీ చైర్మన్ గూడిపాటి మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షులు సింగిర్తి మల్లేశం, భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేష్ పైలెట్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ రామలు నాయక్, మహిళా అధ్యక్షురాలు సునీత, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామిడి శ్రావణ్ ప్రసాద్ రెడ్డి, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.